# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# పరిసరాల విజ్ఞానం
# జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+ / A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలను (గ్రేడ్ Points) ను కింది విధంగా మనం గుర్తుంచుకోవాలి.

**పట్టిక - 1 :**

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 0.5 వరకు | Need Help | 0 |
| "B" గ్రేడు | 0.6 నుండి 1.5 వరకు | Fair | 1 |
| "B+" గ్రేడు | 1.6 నుండి 2.5 వరకు | Good | 2 |
| "A" గ్రేడు | 2.6 నుండి 3.5 వరకు | Excellent | 3 |
| "A+" గ్రేడు | 3.6 నుండి 4.0 వరకు | Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. కొన్ని ఉదాహరణలను ఇప్పుడు చూద్దాం.

**ఉదాహరణ : 1. విద్యాప్రమాణం గ్రేడు నిర్ణయం :** ఒక విద్యాప్రమాణంలో 5 ప్రశ్నలు ఇచ్చినపుడు వాటికి వచ్చిన గ్రేడు A+, B, B+, C, C గా గుర్తించబడ్డాయి. అప్పుడు విద్యాప్రమాణానికి గ్రేడును కింది విధంగా ఇవ్వాలి.

| ప్రశ్న సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | A+ | 4 |
| 2 | B | 1 |
| 3 | B+ | 2 |
| 4 | C | 0 |
| 5 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | **7** |

విద్యాప్రమాణం గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$ = $\frac{7}{5} = 1.4$ ("బి" గ్రేడు - (పట్టిక-1 ఆధారంగా)

**గమనిక - :** ఒకే ప్రశ్న కింద 4 అంశాలను ఇచ్చినచో (ఉదా: మాదిరి ప్రశ్నపత్రంలో I (5), II, III, IV, V, VI, VII) ఆ నాల్గింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. (ఉదా॥కు 4 బాగా రాస్తే A+,3 రాస్తే A, 2 రాస్తే B+, 1 రాస్తే B, ఏమీ రాయకుంటే C).

**ఉదాహరణ - 2 సబ్జెక్టు గ్రేడు నిర్ణయం :**

ఒక సబ్జెక్టులో 6 విద్యాప్రమాణాలు ఉన్నపుడు ఒక విద్యార్థికి వరుసగా B, B+, A, A+, C, C, గ్రేడులు వచ్చినపుడు సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

| విద్యాప్రమాణాల సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | B | 1 |
| 2 | B+ | 2 |
| 3 | A | 3 |
| 4 | A+ | 4 |
| 5 | C | 0 |
| 6 | C | 0 |
| 7 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 10 |

సబ్జెక్టు గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణాల సంఖ్య}} = \frac{10}{7} = 1.43 = B$ గ్రేడు (పట్టిక-1 ఆధారంగా)

**ఉదాహరణ 3 : విద్యార్థి గ్రేడు నిర్ణయం :**

ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 4 తరగతి గ్రేడు నిర్ణయం :**

ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థులు సంఖ్య చేత భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 5 పాఠశాల గ్రేడు నిర్ణయం :**

ఒక పాఠశాలలోని తరగతివారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.

## పరిసరాల విజ్ఞానము - మదింపు పత్రం తయారీకి సూచనలు

- డిశంబరు రెండవ వారము వరకు సిలబస్‌ను తీసుకోవడం జరిగింది.
- విషయావగాహనలో ఐదు ప్రశ్నలు ఇవ్వబడినవి. ఐదవ ప్రశ్నలో నాలుగు ఖాళీలు ఇవ్వబడ్డాయి. ఈ నాలుగు ఖాళీలను కలిపి ఒకే ప్రశ్నగా భావించి గ్రేడు ఇవ్వాలి.
- బొమ్మలు గీయడం అంశానికి సంబంధించి రెండు ప్రశ్నలు కూడా ఇవ్వవచ్చును.
- సమాచార నైపుణ్యాలకు సంబంధించి పాఠ్య పుస్తకంలో ఇచ్చిన పట్టికలలోని అంశాలు ఇవ్వబడ్డాయి.

- విద్యార్థులు సమాచారం సేకరించి నమోదు, విశ్లేషణ చేసినట్లయితే వాటి ఆధారంగా ఈ ప్రశ్నకు జవాబు రాయవలసి ఉంటుంది. సమాచార నైపుణ్యానికి సంబంధించి పాఠ్యపుస్తకంలోని పట్టికల నిర్వహణ, విద్యార్థులు దీని ద్వారా పొందిన అవగాహనను పరీక్షించడానికే ఈ ప్రశ్న ఇవ్వబడినది.
- ప్రశంస, ప్రశ్నించడం లకు సంబంధించి నాలుగు లేదా అంతకంటే ఎక్కువ వాక్యాలు రాసేటట్లు చూడాలి.
- పాఠశాలలో / తరగతిలో ప్రయోగం నిర్వహించారో, లేదో తెలుసుకొనుటకు "చేసి చూడండి. చెప్పండి" అనే అంశాన్ని ఇవ్వడం జరిగింది. ప్రయోగంలో వాడిన పరికరాలు, ప్రయోగ నిర్వహణ విధానం, ప్రయోగ ఫలితాలు, పరిశీలనాంశాలను తెలుసుకునేట్లుగా ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.
- 3వ తరగతిలో పటనైపుణ్యాలకు చెందిన పాఠ్యాంశం చివరన ఉన్నందున ఆ విద్యాప్రమాణం కింద ప్రశ్నలు ఇవ్వలేదు.

## భారత్వ పట్టిక - 3వ తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| కుటుంబం | 1i | - | - | - | - | - | - | 1 |
| ఎవరేం పనిచేస్తారు | - | - | - | - | - | - | - | - |
| ఆడుకుందాం | - | - | - | - | - | - | - | - |
| జంతువులు - వాటి నివాసాలు | 1ii | - | - | - | - | - | - | - |
| మన చుట్టూ ఉన్న మొక్కలు | 1iii | - | - | - | - | 1 | - | 1 |
| ఆకులతో అనుబంధం | 1v | - | 1 | - | - | - | - | 1 |
| ఏమేమి మనం తింటాం | 1iv | - | - | 1 | - | - | - | 1 |
| ఆహారపు అలవాట్లు | - | - | - | - | - | - | - | - |
| మన గ్రామం | 1 | - | - | | 1 | - | - | 2 |
| రకరకాల ఇళ్లు | 1 | 1 | - | - | - | - | - | 2 |
| శుభ్రమైన ఇళ్లే అందమైన ఇల్లు | 1 | - | - | - | - | - | - | 1 |
| మట్టిలో చేసిన పదార్థాలు | 1 | - | - | - | - | - | - | 1 |
| **మొత్తం** | **5** | **1** | **1** | **1** | **1** | **1** | **-** | **10** |

➢ **ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను కుటుంబం పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.**

## భారత్వ పట్టిక - 4వ తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| మానవ శరీరం ఆరోగ్యం - పరిశుభ్రత | 1 | - | - | - | - | - | - | 1 |
| నాకుటుంబం | - | - | - | - | - | - | - | - |
| పని - ఆట | - | - | - | - | - | - | - | - |
| మొక్కలు మరియు జంతువులు | 1 | 1 | - | - | 1 | - | - | 3 |
| మన ఆహారం | 1 | - | 1 | - | - | - | - | 2 |
| మన నివాసం | 1 | - | - | - | - | - | - | 1 |
| మన దేశం | - | - | - | 1 | - | - | 1 | 2 |
| మన ప్రభుత్వం | - | - | - | - | - | - | - | - |
| భారతదేశ చరిత్ర సంస్కృతి | 1 | - | - | - | - | 1 | - | 2 |
| మొత్తం | 5 | 1 | 1 | 1 | 1 | 1 | 1 | 11 |

- **ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను మానవ శరీరం, ఆరోగ్యం పరిశుభ్రత పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.**

## భారత్వ పట్టిక - 5వ  తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| మానవ శరీరం ఆరోగ్యం - పరిశుభ్రత | 1 | - | - | - | - | - | - | 1 |
| నాకుటుంబం | - | - | - | - | - | - | - | - |
| పని - ఆట | - | - | - | - | - | 1 | - | 1 |
| మొక్కలు మరియు జంతువులు | - | 1 | - | - | - | - | - | 1 |
| మన ఆహారం | 1 | - | 1 | 1 | - | - | - | 3 |
| మన నివాసం | 1 | - | - | - | - | - | - | 1 |
| మన ప్రయాణం | - | - | - | - | - | - | - | - |
| మన భూమి | - | - | - | - | - | - | - | - |
| ప్రపంచ శీతోష్ణస్థితి | 1 | - | - | - | - | - | 1 | 2 |
| మన ప్రభుత్వం | 1 | - | - | - | 1 | - | - | 2 |
| మొత్తం | 5 | 1 | 1 | 1 | 1 | 1 | 1 | 11 |

➢ **ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను మానవ శరీరం, ఆరోగ్యం పరిశుభ్రత పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.**